

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





బుధవారం 24 జూన్ 2026 ◆ పేజీలు : 7


# ఆహార భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

- పౌర సరఫరాల శాఖ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు
- వసతి గృహాలు,పాఠశాలలు, రేషన్ దుకాణాల్లో నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి



**గద్వాల, జూన్ 23 (ప్రజాజ్యోతి):** ఆహార భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ విద్యార్థులు,లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ జనరల్ మేనేజర్

మిగతా 2 లో...




# మత్తుకు 'నో' చెప్పి భవిష్యత్తును బంగారంగా మలుచుకోవాలి

- డ్రగ్స్ రహిత జోగులాంబ గద్వాలే లక్ష్యం

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల జూన్23(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా జిల్లావ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక,ఆర్థిక,చట్టపరమైన దుష్పరిణామాలపై ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఇందుకోసం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా,ముమ్మర తనిఖీలతో పాటు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్షణిక ఆనందం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసైతే విద్యాభ్యాసం,ఉద్యోగ అవకాశాలు,కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని

మిగతా 2 లో...

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జాజాపూర్ లో విత్తన మేళాను ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 (ప్రజాజ్యోతి)** జిల్లాలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. రైతులు మేళాలో లభించే నాణ్యమైన విత్తనాలను తీసుకోవాలన్నారు. మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను ఆ గ్రామ సర్పంచి సంగీత తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని అన్నిరైతు వేదికలలో ఇలాంటి విత్తన మేళాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. జిల్లాలో రైతులు ఎక్కువగా వరిని పండిస్తారన్నారు. ఈ సీజన్ లో జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశామని ఆమె చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం రికార్డు స్థాయిలో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సీతా ఫలాలు, మామిడి తోటల ను సాగు చేసే రైతులు కూడా ఉన్నారని, ఉద్యాన పంటలు కూడా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అంతర్ పంటలను కూడా ప్రోత్సహిస్తోందనీ, రైతులు ఆ దిశగా

మిగతా 2 లో...

# 2026-27కు వార్షిక రుణ ప్రణాళిక ఖరారు

- జిల్లా అభివృద్ధికి బ్యాంకులు, శాఖలు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



2 లో...

# ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి

- అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చడమే లక్ష్యం
- వనపర్తి నియోజకవర్గంలో 2.75 లక్షలకు పైగా ఓటర్లు
- జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల
- డబుల్ ఓట్లు, అనర్హ నమోదుల తొలగింపే ఎస్ఐఆర్ ఉద్దేశం: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి ఓటరిని ఓటరు జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జూన్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి పేర్లు, డబుల్ ఓట్లు, అర్హత లేని నమోదులను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన ఓటరు జాబితాలను రూపొందించనున్నట్లు చెప్పారు. వనపర్తి నియోజకవర్గంలో 2,75,570 మంది ఓటర్లు, 316 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. జూన్ 25 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను

మిగతా 2 లో...

## ఆహార భద్రత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఈ.భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం గద్వాల పట్టణంలోని కేజీబీవీ (గోనుపాడు),ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్,కుంటవీధి రేషన్ దుకాణం,అలాగే ఎర్రవల్లి మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్,బీచుపల్లి,కొండేరు రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ,జిల్లాలోని వసతి గృహాలు,పాఠశాలలు,కళాశాలల్లో నాణ్యమైన బియ్యం వినియోగిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించినట్లు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులకు సూచించారు.బియ్యాన్ని తేమ లేకుండా,గాలి,వెలుతురు ప్రసరణ ఉండే ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. వంటశాలలు,ఆహార నిల్వ గదుల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో కూడా నాణ్యమైన బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని పేర్కొన్నారు.అంతకుముందు కేజీబీవీ గద్వాలలో వంటశాల,ఆహార నిల్వ గదులను పరిశీలించిన ఆయన,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత,రుచి,నిర్వహణపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలలో సాంకేతిక సహాయకులు రెహమాన్, జిల్లా మేనేజర్ విమల,డిప్యూటీ తహసీల్దార్ వాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పంపిణీ చేస్తారని, ఇప్పటివరకు 82 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తైందన్నారు. ఓటర్లు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి, అవసరమైన గుర్తింపు పత్రాలతో సమర్పించాలని సూచించారు. జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 28 నాటికి అభ్యంతరాల పరిష్కారం పూర్తి చేసి, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు లేదా నియోజకవర్గాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, తప్పుడు సమాచారం అందించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐఆర్ నిర్వహణ కోసం 316 మంది బీఎల్ఓలకు శిక్షణతో పాటు అవసరమైన సామగ్రి అందజేసినట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మేళా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)



ఆసక్తి కనబరచాలని కోరారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయం చేసుకుని ఆయిల్ ఫామ్ సాగు చేసేలా జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం యూరియా ఆన్‌లైన్ యాప్ ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 76 రైతు వేదికలుండగా 60 రైతు వేదికలలో విత్తన మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తొలిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలోని రైతు వేదికలలో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ, బుధవారం రోజు జిల్లాలోని మిగతా రైతు వేదికలలోనూ విత్తన మేళాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ నెల 23 నుంచి 30 వరకు రైతు వేదికలలో విత్తన మేళాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఆయా విత్తన మేళాలలో 7 రకాల సన్న రకం వరి విత్తనాలతో పాటు కంది, పెసర, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విత్తన మేళాలలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, ఏ.వో. బాలదినకర్, ఏ.ఈ.వోలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మత్తుకు 'నో'చెప్పి భవిష్యత్తును బంగారంగా మలుచుకోవాలి





(మొదటి పేజీ తరువాయి...)

హెచ్చరించారు. సరదాగా ప్రారంభమైన అలవాటు చివరికి జీవితాన్ని చీకటిలోకి నెట్టేస్తుందని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయని, ఆందోళన,నిరాశ వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.మత్తుకు బానిసైన వారు నేరాల వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం కూడా అధికంగా ఉంటుందని చెప్పారు. డ్రగ్స్ రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, విదేశీ ప్రయాణాలు వంటి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలు, నివాస ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్–100 లేదా సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువు,క్రీడలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రూరల్ ఎస్సై శ్రీకాంత్ విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమన్న,ఉపాధ్యాయులు,రూరల్ పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్ నిత్య వెంకటేష్,ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2026-27కు వార్షిక రుణ ప్రణాళిక ఖరారు

**మహబూబ్‌నగర్, జూన్ 23 (ప్రజాజ్యోతి బ్యూరో)** మహబూబ్‌నగర్ జిల్లాకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.11,782.81 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సమావేశంలో కలెక్టర్ వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బ్యాంకుల కంట్రోలర్లు, డీఆర్‌డీఓ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు, మెప్మా, పరిశ్రమల శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల అభివృద్ధికి అవసరమైన రుణాలు అందించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం 2,91,523 ఖాతాలకు రుణాలు అందించేలా లక్ష్యాన్ని నిర్దేశించినట్లు వెల్లడించారు. మొత్తం రుణ ప్రణాళికలో రూ.9,024.37కోట్లు (76.59శాతం) ప్రాధాన్యతా రంగాలకు కేటాయించగా, రూ.2,758.44కోట్లు (23.41 శాతం) ప్రాధాన్యతేతర రంగాలకు కేటాయించినట్లు తెలిపారు. ప్రాధాన్యతా రంగంలో వ్యవసాయ రంగానికే అత్యధికంగా రూ.6,441.71 కోట్లు కేటాయించారు. ఇందులో పంట రుణాలకు రూ.2,794.62 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలకు రూ.2,382.93 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు మరియు అనుబంధ రంగాలకు రూ.1,264.16 కోట్లు కేటాయించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.2,467 కోట్లు కేటాయించగా, ఇందులో సూక్ష్మ పరిశ్రమలకే రూ.1,887 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. గృహ రుణాలకు రూ.38 కోట్లు, విద్యా రుణాలకు రూ.26.25 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు రూ.14.81 కోట్లు కేటాయించారు. ప్రాధాన్యతేతర రంగంలో వ్యక్తిగత రుణాలకు రూ.653.64 కోట్లు, గృహ రుణాలకు రూ.493.73 కోట్లు, ఇతర రుణాలకు రూ.1,507.90 కోట్లు, విద్యా రుణాలకు రూ.41.76కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనలో బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 2025–26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించి, బ్యాంకుల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివరాలను సమగ్రంగా సమర్పించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను ఆదేశించారు. 2026–27 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసికంలో కనీసం 30 శాతం లక్ష్యాన్ని సాధించాలని బ్యాంకులకు సూచించిన కలెక్టర్, తదుపరి సమావేశంలో పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు. అలాగే పీఎం స్వనిధి పథకం అమలుపై ప్రతి 15 రోజులకు ఒకసారి మున్సిపాలిటీల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని మెప్మా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, ఆర్‌బీఐ ఎల్‌డీఓ జి. శ్రీకాంత్, నాబార్డ్ డీడీఎం షణ్ముఖచారి, ఎల్‌డీఎం చంద్రశేఖర్, ఎస్‌బీఐ సీఎం (క్రెడిట్) మహమ్మద్ జాఫర్, పరిశ్రమల శాఖ జీఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు




**నాగర్ కర్నూల్ : జూన్ 23 (ప్రజాజ్యోతి)** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కందూరు వెంకటేశ్వర్ డ్డిని మంగళవారం ఏటిగడ్డ నర్సింహా రెడ్డి రెడ్డి కన్వేన్షన్ హాల్ లో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు,తపస్ మండల స్థాయి,జిల్లాస్థాయి, రాష్ట స్థాయి తపస్ కార్యవర్గ బృందం, అధికారులు, ఆ త్మీయులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చీకటినుంచి వెలుగులోకి దారి చూపించేవారే గురువులని,సమాజంలో ఉన్నతమైన స్థానం గురువులదని సమాజ నిర్మాత దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మించబడి విద్యార్థులను భావి భారత నిర్మాతలుగా తీర్చిదిద్దే భాధ్యత ఉపాధ్యాయుడు తన భుజ స్కంధాల మీద వేసుకొని తన వృత్తిలో మమేకమై,ఎంతో మంది విద్యార్థినీ,విద్యార్థులను తీర్చిదిద్దుతారని కందూరు వెంకటేశ్వర్ రెడ్డి కూడ అదే కోవకు చెందుతారని వృత్తి ధర్మానికీ ఎంతో న్యాయం చేస్తూ 1993 వ,సంవత్సరలో బండపల్లి గ్రామంలో డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించండి, అని తల్లిదండ్రులను ఒప్పించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఉన్నత విద్యను అభ్యసించేలా ఎంతో మంది విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసి మొక్కలు నాటించి పెంచి పోషించి భుత్వంచే ప్రత్యేకమైన గుర్తింపు ప్రశంసలు పొందారని,నాటి నుంచి ఇప్పటి వరకు ఏ పాఠశాలలో పనిచేసినా విద్యార్థులతో మమేకమై వారి తల్లిదండ్రులను సంప్రదించి 10వ,తరగతి తర్వాత కూడా ఎక్కడా చదువు ఆపకుండా ఉన్నత విద్యాభ్యాసం చేయాలని ఎప్పటికప్పుడు మోటివేషన్ చేసి ఫోన్ అందుబాటులో లేని కాలంలో ఉత్తరాలద్వారా తెలియజేసేవారని అన్నారు. నేడు వీరి విద్యార్థులు మంచి హోదాలో మంచి స్థాయిలో వున్నారని ఇప్పటికి వీరికి ఫోన్లో గురు శిష్య సంబంధాలు వున్నాయని తాను ఎక్కడ పనిచేసినా ప్రత్యేకంగా వారి వారి స్థాయిలను బట్టి ఏ ఏ కోర్సులల్లో చేరితే రాణిస్తారో ప్రోత్సాహిస్తూ దిశా నిర్దేశనం చేస్తూ, ఆర్థిక సహాయం చేస్తూ,విద్యార్థులకు అండదండగా ఉంటూ,పాఠశాల వదిలాక కూ డా కొంత సమయాన్ని స్పెషల్ హోమ్ వర్క్స్, మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా, ఆటలు ఆడించడం ఎల్లవేళలా, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసేవారని కొనియాడారు.ఈ కార్యమానికి సభాధ్యక్షులు సుల్తాన్ మోయినూద్దీన్ FAC HM చంద్రకల్ ,ఏఏపిసి చైర్మన్ వెంకటమ్మ, అనుపటి మల్లిఖార్జున్, తపస ఉపాధ్యక్షులు,పెంటయ్య, తపస్ ప్రధాన కార్యదర్శి,ప్రొద్దుటూరి ఎల్లారె డ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,బీజేపీ నాయకులు మల్లిఖార్జున్, రాజశేఖర్ రావు, ఉమాదేవి, ఎమ్. ఈ.ఓ రాజారెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులుశేఖర్ పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు

- జ్ఞాన దీప్తి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్






**ఎర్రవల్లి జూన్ 23(ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆయన సూచించారు.ఎర్రవల్లి మండల కేంద్రంలోని బెటాలియన్ పోలీస్ ట్రైనింగ్ సెమినార్ హాల్లో మంగళవారం నిర్వహించిన 'జ్ఞాన దీప్తి'పాఠశాలల ప్రారంభ మార్గదర్శక శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ–ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యాశాఖకు సంబంధించిన 32 పారామీటర్లలో జిల్లా మెరుగైన ర్యాంకింగ్ సాధించేలా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని కోరారు.యూడైస్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని,ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.ఇటీవల విద్యాశాఖ అధికారులతో కలిసి ఫిన్లాండ్ దేశంలో పర్యటించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసినట్లు తెలిపారు.అక్కడి విద్యా వ్యవస్థలోని కొన్ని ఉత్తమ అంశాలను జిల్లాలో అమలు చేసి విద్యా నాణ్యతను పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.మండల విద్యాధికారులు (ఎంఈఓలు)తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి నెల 15వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.అనుమతి లేకుండా పాఠశాలలకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని,15 రోజుల్లో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పోషణ్ యాప్‌లో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రత్యేక పునశ్చరణ తరగతుల ద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థుల విద్యా ప్రగతికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ అగస్టీన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ద్వారా పలు అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు.కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ,బెటాలియన్ కమాండెంట్ జయరాజు,అసిస్టెంట్ కమాండెంట్ పాణి,సెక్టోరియల్ అధికారులు,ఎంఈఓలు,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్ జూన్ 23 (ప్రజా జ్యోతి)** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,ప్రత్యేక పూజలలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీకూచుకుళ్ల దామోదర్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి వారి సతీమణి డా.కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, నాగ ర్‌కర్నూల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని దైవాన్ని ప్రార్థించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బీసీ హాస్టల్ సీట్ల పెంపుకు విజ్ఞప్తి



**వనపర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తక్షణమే అదనపు సీట్లు మంజూరు చేసి వసతి సౌకర్యాలను విస్తరించాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ కోరారు. జిల్లాలో బీసీ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తగిన హాస్టల్ వసతి కల్పించేందుకు బీసీ హాస్టల్ సీట్ల సంఖ్యను పెంచాలని మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బీసీ విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ప్రస్తుతం ఉన్న హాస్టల్ సీట్లు సరిపోవడం లేదని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరివాటి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రారంభం కానుందని, ప్రతి ఓటరికి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీల తరఫున నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించాలని సూచించారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా పూరించి సంబంధిత బీఎల్ఓలకు సమర్పించాలని తెలిపారు. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, అలాంటి నమోదులను గుర్తించి తొలగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం–6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ అనంతరం జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటి పరిష్కారం పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఓటరు జాబితాల ప్రక్షాళన, పారదర్శకత, ఖచ్చితత్వం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు, ప్రజలు చురుకుగా పాల్గొని సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యప్రకాశ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులు కొత్తగొల్ల శంకర్ (టీడీపీ), గట్టు యాదవ్ (బీఆర్ఎస్), ఎం.ఏ. రహీమ్ (ఏఐఎంఐఎం), పుట్టా ఆంజనేయులు (సీపీఐ–ఎం), పి. తిరుపతయ్య (కాంగ్రెస్), శ్రీనివాస్ గౌడ్ (బీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

# మత్తు మాయకు దూరంగా... ఉజ్వల భవిష్యత్తుకు చేరువగా

- కల్వరాల పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఎస్సై జె నరేష్






**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై మంగళవారం రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై జై నరేష్. నాగర్ కర్నూలు జిల్లా పర్యాటకశాఖ అధికారి నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సాధించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు తప్పుడు మార్గాలలో వెళ్లకుండా జాగ్రత్త పడాలని వారు అన్నారు. అనంతరం నాగర్కర్నూల్ జిల్లా పర్యటనశాఖ అధికారి నరసింహ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు విద్యార్థులతో సరదాగా వాలీబాల్ ఆట వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం గ్రామ వార్డు సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో గల బీసీ కాలనీ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఆ కాలనీకి మంజూరైన ఇండ్లలో ప్రస్తుతం ఎన్ని పూర్తి కావచ్చాయని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ ను ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 6 ఇండ్లు స్లాబ్ పూర్తి కావచ్చాయని, మిగతా ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్, రూఫ్ లెవెల్ లో ఉన్నాయని పీడీ కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ అదే కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు నారాయణపేట, మక్తల్ పట్టణాల్లోనే ఉన్నాయని హౌసింగ్ పీడీ కలెక్టర్ కు తెలపగా ఆయా పట్టణాల్లో ఎల్ –2 లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు,హౌసింగ్ ఏ.ఈ పాల్గొన్నారు.



## ఓటరు జాబితా ప్రక్షాళనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబుల్ ఓట్లు వంటి వాటిని తొలగించి ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ప్రామాణికంగా రూపొందించడమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం వనపర్తిలో 2కే రన్ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన రన్ నూతన బస్టాండ్ వరకు వెళ్లి తిరిగి ప్రారంభ స్థలానికి చేరుకుంది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు ఎస్పీ రాజేష్ మీనా జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ఓటర్ల పేర్లు తొలగించేందుకు కాదని, ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రక్రియ అని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఓటరికి బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిని పూర్తిగా నింపి తిరిగి సమర్పించడం ద్వారా తమ పేరు ఓటరు జాబితాలో కొనసాగుతున్నట్లు నిర్ధారించుకోవాలని సూచించారు. నిజమైన ఓటర్ల జా బితా రూపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2కే రన్‌లో యువత, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యప్రకాశ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సీపీఓ హరికృష్ణ, డీఎస్పీ గిరిప్రసాద్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ విజయవంతం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా వినయసనం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నిమ్మకు నిరేత్తకుండా వ్యవహరిస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27, 000 పైగా ప్రభుత్వ పాఠశాలలో ఉంటే అందులో రేషనల్లైజేషన్ పేరుతో 23 వేల పాఠశాల మూసివేస్తానన్న ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ బంద్ యొక్క ముఖ్య ఉద్దేశం 27,000 స్కూళ్లలో 23000 స్కూళ్ల మూసివేత ఉపసంహరించుకోవాలి అలాగే ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావడంతో పాటు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. అదే విధముగా ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులతో పాటు టీచర్ పోస్టులను నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలకు పక్క భవనాలు నిర్మించడంతో పాటు ఫుడ్ పాయిజన్ కు తావు లేకుండా పకడ్బందీగా నాణ్యమైన ఆహారాన్ని విద్యను అందించాలని అన్నారు. ఎన్ ఈ పి 2020 ని అమలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలని అన్నారు. ఈ పాఠశాల బంద్‌లో నర్వ,మాగనూరు, కృష్ణ, మక్తల్ మండలాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు విజయవంతంగా బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్ నాని చరణ్ ,నరహరి ,రమేష్, పరశురాం, మూర్తి, మల్లికార్జున్, అనిల్ రాకేష్ ,నవీన్, ఆనంద్, సాయి కిషోర్, రమేష్ శ్రీను,అక్షయ్, పాల్గొన్నారు.



# నానో యూరియా,నానో డీఏపీ వినియోగాన్ని ప్రోత్సహించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- విత్తన మేళాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలి



**అయిజ జూన్ 23(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.మంగళవారం ఐజ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి వంగడాలను మాత్రమే రైతులు సాగు చేయాలని, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఈ రకాల విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు కందులు,వేరుసెనగ,కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు.నానో యూరియా,నానో డీఏపీ వినియోగాన్ని రైతుల్లో ప్రోత్సహించేలా ఎరువుల డీలర్లు,వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఈ ఏడాది మొక్కజొన్న పంట రికార్డు స్థాయిలో సాగు కావడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా దిగుబడిని సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భం గా వివిధ మండలాల వారీగా యూరి యా యాప్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురు రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న కందుల విత్తనాలను పంపిణీ చేశారు. విత్తనాలు, ఎరువుల విక్రయ స్టాళ్లను పరిశీలించిన కలెక్టర్, రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను నిబంధనల ప్రకా రం విక్రయించాలని డీలర్లకు సూచించారు.అనంతరం సమీపంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్,'మన ఊరు–మనబడి'కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పను ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థి రవిచంద్ర ఈ నెల 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మోడల్ యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ (ఎంయూఎన్) కార్యక్రమానికి ఎంపిక కావడంపై పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.తదుపరి ఐజ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సాదా బైనామా,భూభారతి తదితర దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప,ఐజ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,ఆత్మ ప్రాజెక్టు అధికారి జగ్గు నాయక్,ఎంఏఓ జనార్ధన్,తహసీల్దార్ జ్యోతి,మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు,ఏఈఓలు,ఇతర అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## ఎదుటి వ్యక్తులపై వ్యాఖ్యలు చేయడం కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం అవుతున్నది చూసి నాయకులకు భయం పట్టుకుంది
- జనసేన పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ మణి కంఠ గౌడ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తేనే తమ అస్తిత్వం కోల్పోతామన్న భయంతో కొందరు నాయకులు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని జనసేన పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ జిల్లా నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి సూర్యాపేట మీదుగా వెళ్తున్న సందర్భంలో ఆయన జన సైనికులకు, అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లడం జరిగింది ఆ సందర్భంలో పవన్ కళ్యాణ్ ను చూసేందుకు వేలాదిగా తరలివచ్చిన జనసైనికులను అభిమానులను చూసి మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అస్తిత్వం కోల్పోతామన్న భయంతో వారి ప్రాంతంలో అభివృద్ధిని పట్టించుకోకుండా తమ నాయకుడు పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే గొప్పవారిమవుతామన్న వారి దుర్బుద్ధిని ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి తనను ఎన్నుకున్న సూర్యాపేట ప్రజలకు సేవ చేయడం మరిచిపోయి నేటి యువతరానికి రాజకీయ భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకోవడం సిగ్గుచేటు అని ఇకపై తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పై నోరు జారితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఇక గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తండ్రి కెసిఆర్ తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన మహిళా నాయకురాలు కవితక్క ఆస్తి పంపకాల కారణంగా టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తాను గత పది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రజలకు చేసిన అన్యాయాన్ని మర్చిపోయి టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ప్రజలను మభ్యపెడుతున్నది అందరూ గమనిస్తున్నారని, పార్టీ స్థాపించి ప్రజల సమస్యలపై పోరాటం చేయాలి కానీ అది వదిలేసి తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పై అనుచిత వేకలు చేయడం ఆమె రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కవితక్క బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిందని ప్రజలకు చెప్పుకొస్తున్నారు. ఒకప్పుడు అదే పార్టీలో ఉన్న మీరు ప్రజలకు ఏం చేశారన్నది చెప్పాలన్నారు. ఇవన్నీ వదిలేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రశ్నించేందుకు జనసైనికులను సిద్ధం చేస్తున్న తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆయన ఘాటుగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ ఒక బలమైన ప్రాంతీయ పార్టీగా మారబోతుందన్న భయంతో తెలంగాణలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పై చేస్తున్నటువంటి అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేతగాని వ్యాఖ్యలుగా చూస్తున్నారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన జనసేన పార్టీలోకి వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో గల్లీ నుండి రాష్ట్ర గడ్డపై జనసేన పార్టీ జెండా రెపరెపలాడబోతుందన్నారుకాబట్టి నాయకులారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తుందో లేదో అన్నదానిపై దృష్టి పెట్టి ప్రశ్నిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. ఇట్టి మీడియా సమావేశంలో కొడంగల్ జనసేన నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ అశోక్ కుమార్ మరియు నారాయణపేట నాయకులు వెంకీటేష్ క్రిష్ణ నరేష్ మక్తల్ నాయకులు హనుమంతు రామన్ గౌడ్ గౌడి బాలు రెడ్డి వీరేష్ భీమేష్ కావాలి ప్రవీణ్ కమ్మరి శ్రీను పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన ధరల భారాన్ని తగ్గించాలి

- ఐద్వా జిల్లా కోశాధికారి, సర్పంచ్ దొడ్ల కవిత

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలకు నిరసనగా నరసింహ నగర్ కాలనీలో గ్యాస్ బండ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కోశాధికారి సర్పంచ్ దొడ్ల కవిత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా భారతదేశంలో నిత్యవసర వస్తువుగా ఉన్నటువంటి గ్యాస్ బండ ధరలను పెంచడం ద్వారా గృహిణులు, చిన్న వ్యాపారస్తులు పేద ప్రజలందరూ ఇబ్బందులు గురవుతున్నారు, డీజిల్, పెట్రోల్ పెరగడం ద్వారా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం జరిగింది. దీనివల్ల పేద ప్రజలు కొనుగోలు శక్తి తక్కువ కావడంతో పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్యాలు గురవుతున్న పరిస్థితి మహిళల్లో ఎక్కువగా ఉంది. కాబట్టి పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. తగ్గించకపోతే రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి సర్పంచ్ దొడ్ల కవిత, ఐద్వా pజిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల మంజుల, గ్రామ నాయకురాళ్లు శంకరమ్మ, చెన్నమ్మ, సుభద్రమ్మ, అఖిల స్వరూప, బొజ్జమ్మ, సత్తెమ్మ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- **గురుకుల కళాశాలలో వంటశాల, స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మంగళవారం నాగవరం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పెద్దమందడి బాలికల)ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాల, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి విద్యార్థినులకు అందిస్తున్న బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన వస్తువుల గడువు తేదీలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో కళాశాల, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థినులకు అందించే ఆహారంలో నాణ్యత, ఆహార భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హాస్టల్, వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి సమావేశమై వారికి అందుతున్న ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కళాశాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 25 నుంచి ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

- **గుర్తింపు కార్డుతోనే బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లాలి**
- **ఒకే వ్యక్తికి బహుళ ఓట్లు ఉంటే కఠిన చర్యలు: కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (ప్రజా జ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు, బీ ఎల్‌వోలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. బీఎల్‌వోలు తప్ప ఇతరులు, ముఖ్యం గా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫారాలు పంపిణీ చేయరాదని స్పష్టం చేశా రు. ఇంటికి తాళం ఉంటే మూడుసార్లు వెళ్లి ఫారాలు అందజేయాలని సూచించారు. జూలై 1 నాటికి పంపిణీ పూర్తి చేసి, పూరించిన ఫారాలను బీఎల్‌వో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐఆర్ పూర్త య్యే వరకు బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు సెలవులు మంజూరు చేయబోమన్నా రు. బుధవారం మండల కేంద్రాల్లో ఓటర్ల అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు.

## మొహరం పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- **: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**



**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి**నారాయణపేట జిల్లా ప్రజలందరూ మొహరం పండుగను పరస్పర గౌరవం, సోదరభావం, సామాజిక సామరస్యంతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మొహరం పండుగ సందర్భంగా సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ తదితర మాధ్యమాలలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు, మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసే వీడియోలు, ఫోటోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.ఇతర మతాలు, వర్గాలు లేదా వ్యక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న పోస్టులు చేసిన వారిపైన, వాటిని షేర్ చేసిన వారిపైన, అవసరమైతే సంబంధిత గ్రూప్ అడ్మిన్లపైన కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మొహరం పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమైన ప్రార్థనా స్థలాలు, పీర్ల చావిడీలు, ఊరేగింపు మార్గాల వద్ద పోలీసు బలగాలు మోహరించబడతాయని పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని, 24 గంటల పాటు సైబర్ మానిటరింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు 8712670399 కి సమాచారం అందించాలని కోరారు.ప్రజలందరూ పుకార్లను నమ్మవద్దని, నిర్ధారణ లేని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు శాఖకు సహకరించి మొహరం పండుగను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య

- **పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి**
- **నాణ్యమైన దర్యాప్తుతో శిక్షల శాతం పెంచాలి**

**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 (ప్రజా జ్యోతి)**నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డీఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని డీఎస్పీ నల్లపు లింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన డీఎస్పీ, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సీఐలు, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు సమయంలో అనుసరించాల్సిన విధానాలు, సేకరించాల్సిన ఆధారాలు, కేసు దర్యాప్తులో పాటించాల్సిన ప్రామాణిక విధానాల (ఎస్ఓపి) గురించి అధికారులకు వివరంగా మార్గనిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు ఉండాలని, ముందస్తు కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ప్రకారం కేసులను ఛేదించాలని సూచించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి దశను కూలంకషంగా పరిశీలించి పారదర్శకతతో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ / ఎస్టీ చట్టం కింద నమోదయ్యే కేసులు, ఇతర గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి 60 రోజుల్లోపు చార్జ్‌షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీసు అధికారి స్టేషన్ నిర్వహణతో పాటు పూర్తి స్థాయి దర్యాప్తు నైపుణ్యాలు కలిగి ఉండాలని, కేసుల వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు.సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ పాలనలో సమర్థత పెంపునకు ఓరియెంటేషన్ శిక్షణ



**వడ్డేపల్లి జూన్ 23(ప్రజా జ్యోతి ):**హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన మున్సిపాలిటీ చైర్‌పర్సన్ల ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ధర్మ పాల్గొన్నారు.స్థానిక సంస్థల పరిపాలన,పట్టణాభివృద్ధి, ప్రజాసేవల మెరుగుదల,పారదర్శక పాలన,మౌలిక వసతుల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.టి.కె.శ్రీదేవి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి,డైరెక్టర్ జనరల్, మున్సిపల్ పాలకవర్గాల బాధ్యతలు, పట్టణాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర,ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంజుల ధర్మ మాట్లాడుతూ,వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఉపయోగపడే పలు అంశాలపై అవగాహన పెంపొందించుకున్నామని తెలిపారు.పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి,పారిశుధ్య నిర్వహణ,తాగునీటి సరఫరా,హరితాభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.మున్సిపల్ పాలనలో నూతన విధానాలను తెలుసుకోవడంతో పాటు ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఆమె అభిప్రాయపడ్డారు.

## పెద్దాపూర్ లో పీర్లను దర్శించుకున్న మంత్రి సీతక్క,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూన్ 23 (ప్రజా జ్యోతి )** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పెద్దాపురం గ్రామంలో కొనసాగుతున్న మొహరం వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎమ్మెల్యే కూచుకుళ్ళరాజశేఖర్ రెడ్డిలు పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్తు పానీయాల నియంత్రణపై కళా ప్రదర్శన



**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మంగళవారం ఉదయం నారాయణ పేట జూనియర్ కళాశాలలో మత్తు పానీయాలు మరియు మత్తు పదార్థాల నిర్మూలనపై ఆంటీ డ్రగ్స్ అవగాహన కోసం కళా ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాకారులు పల్లె జానపదాల ద్వారా కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కలిగించడం జరిగింది. గ్రామాల్లోని తల్లిదండ్రులు మత్తు పానీయాలకు లోనై కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయని అదే విధంగా నేటి యువత సెల్ ఫోన్ లో పడి చెడు వ్యసనాలకు లోనవుతున్నారని తద్వారా భవిష్యత్ అంధకారమవుతుందని పాన్, జర్దా, గుట్కా, తంబాకు, నల్ల మందు బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని కళారూపాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రషీద్ , కళాశాల లెక్చరర్స్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్ ,నరసింహ ,బాలయ్య సుగుణ పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం – ఏబీవీపీ




**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 ప్రజా జ్యోతి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహించబడింది.ఏబీవీపీ నారాయణపేట నగర కార్యదర్శి మన్నె సతీష్, ఇంతియాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, ఆదివాసీ, గిరిజన, దళిత బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

**డిమాండ్లు:**★ 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి.★ ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.★ విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పకడ్బందీగా అమలు చేయాలి.★ ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ డి ఈ ఓ , టీచింగ్ మరియు నాన్–టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.★ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలి.★ గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలి.★ జాతీయ విద్యా విధానం ( ఎన్ ఈ పి–2020) అమలు చేయాలి.★ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.★ ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలి.ప్రభుత్వం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ యొక్క కార్యక్రమంలో శివ, తరుణ్, ఇంతియాజ్, అభి, అజయ్,చరణ్, ఓంకార్, అరుణ్, ఈశ్వర్,తరుణ్, భాను,జస్వంత్, భాను, మణి ,రవి,మొదలగు ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో అసైన్ ల్యాండ్

- 293 సర్వేలో అక్రమ వెంచర్
- అసైన్డ్ ల్యాండ్ సిసిఎల్లో మాయం
- పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది
- అక్రమ వెంచర్ పై లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బాలిశ్వర్
- లోక యుక్త నుంచి అక్రమ దారులకు నోటీసులు జారీ
- వచ్చేనెల 3న హాజరుకావాలని ఆదేశాలు
- నోటీసులు అందిన... రోడ్లు వేస్తున్న వైనం
- రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి




**నాగర్ కర్నూల్ జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామ కంఠం ప్రభుత్వ భూమి293 సర్వేలో అదేవిధంగా బల్మూరు మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామ సర్వేలోని 57 సర్వే లో ఉన్న మొత్తం ఆరు ఎకరాల ఒక గుంట భూమిని సరిహద్దు రాళ్లను అక్రమంగా తొలగించి, ప్రభుత్వ అసైన్ భూమిని కబ్జా చేసి అక్రమంగా శ్రీ హర్ష ఎన్ క్లోవేస్ రేయ్ రా పేరిట, డిటిసిపి అని నామకరణం చేసి అన్ని అప్రూవల్ ఉన్నట్టు... దర్జాగా ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్ లో కొంతమంది ఏజెంట్లు వ్యాపారాలు కొనసాగిస్తున్న పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజల నుంచి సర్వత్వ విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా గతంలో 293 సర్వే ప్రభుత్వ భూమిని ఒక చర్చి కొరకు... ఇవ్వడం జరిగిందని సమాచారం.. అలాంటి భూమి 2014 సంవత్సరం వరకు అసైన్ ల్యాండ్ గా నమోదయి దసరాల్లో ఉన్న.. అట్టి భూమి 14 మంది పేరుమీద రిజిస్ట్రేషన్ అయిందని సవాలు చేస్తూ... అచ్చంపేట పట్టణం వలపట్ల కాలనీకి చెందిన బాలేశ్వర్ కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారులు టీచర్లు తమ పేర్ల మీద నమోదు చేసుకున్నారని... ప్రభుత్వ భూమి ఎలా పట్టా భూమిగా మార్చారని.. లోకాయుక్త కోర్టుకు ఆశ్రయించడం జరిగింది. అదే మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి పేషీలో కూడా వివాదాస్పద భూమిపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వలపట్ల కాలనీకి చెందిన బాలిశ్వర్ స్పష్టం చేశారు. ఈ అక్రమ వెంచర్ పై లోకాయుక్త కోర్టు అక్రమ దారులకు గతంలో నోటీసులు జారీ చేసిన... అవేమి పట్టదు అన్న చందంగా వెంచర్లో రోడ్లు వేస్తున్న వైనం. కాగా వచ్చేనెల మూడవ తేదీన లోకాయుక్త కోర్టులో విచారణ ఉన్నట్లు విశ్వాస నియమైనా సమాచారం. ఈ అసైన్ ల్యాండ్ ను కొంతమంది ఉన్నతాధికారులతో... కలిసి ప్రభుత్వ భూమి 293 సర్వే నెంబర్ను సిసిఎల్ లో తొలగించినట్టు ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ల్యాండ్ ను ఆక్రమించుకొని అక్రమ వెంచర్ చేసి... కోట్లలో రూపాయలు సంపాదిస్తున్నారని... ఇలాంటి వెంచర్లు రేపు జరిగి రానిది జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని... ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు... కొంతమంది రిపోర్టర్లు వెంచర్ దారులకు వివరణ కోరగా... మీ ఇష్టం వచ్చినట్లు కథనాలు రాసుకోండి..? మా ఇష్టం ఉన్నట్లు ప్రభుత్వ భూములను కొని ఇలాగనే వెంచర్లు చేసి సంపాదిస్తాం...? మీరు ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి..? మీరు ఎక్కడ కు వెళ్లి ఫిర్యాదు చేసిన మమ్మల్ని ఎవరు ఏమి చేయ లేరని దర్జాగా అక్రమ దారులు సమాధానం చెబుతున్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి






**నారాయణపేట ప్రతినిధి జూన్ 23 (ప్రజా జ్యోతి)**ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత కీలకమని, ఈ ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. ఎస్. ఐ ఆర్ లో భాగంగా నిర్వహించే ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక బాధ్యత ఉంటుందని, ఇంటింటికి వెళ్లి సర్వే చే సేటప్పుడు వచ్చే అనుమానాలను శిక్షణా తరగతిలోనే నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నారాయణ పేట నియోజక వర్గ స్థాయి బీ ఎల్ వో లు, సూపర్ వైజర్ల కు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, మొదటి నాలుగైదు రోజుల్లో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ చేయాలన్నారు. పంపిణీ చేసే సమయంలోనే ఆయా ఇంటి యజమానులకు ఫామ్స్ పూర్తి చేయాలని చెప్పాలని, మళ్ళీ తిరిగి వస్తామని తెలపాలన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు ఉండదు అని ఇంటి యజమానులకు తెలియజేయాలన్నారు. ఫామ్స్ నింపలేని నిరక్షరాస్యులకు బీ ఎల్ వో లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. బి ఎల్ వో లు, ఏ ఈ ఆర్ వో లు ఎన్ని ఫామ్స్ ఇచ్చారు ! ఎన్ని తిరిగి తీసుకున్నారు అనే విషయం తమకు తెలుస్తుందని ఆమె చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎవరికి సెలవులు,బదిలీలు, మినహాయింపులు ఉండవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలని, రెండు ఓట్లు ఉన్నా, రెండుచోట్ల ఓటు వేసినా చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ చేసే సమయంలోనే ఆ పోలింగ్ బూత్ ల పరిధిలోని వీ ఐ పీ ల జాబితా ను తయారు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా ఏ చిన్న పొరపాటు చేయవద్దని ఆమె తెలిపారు. బీ ఎల్ వో లు రెగ్యులర్ విధులతో పాటు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను కూడా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అంగన్ వాడీ టీచర్ల మొబైల్ ఫోన్ లలో యాప్ డౌన్ లోడ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్ వో రాజేశ్వరి, ఆర్డీవో రమేష్, కలెక్టరేట్ ఏ వో అనిల్, కోయిల కొండ, దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి: ఎస్సై రామన్ గౌడ్



**చిన్నంబావి,జూన్ 23 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల వ్యాప్తంగా మొహరం వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్సై రామన్ గౌడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎస్సై రామన్ గౌడ్ విలేకరుల తో మాట్లాడుతూ. మండలంలోని అన్ని గ్రామాలు, పల్లెలు, మొహరం ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలని కోరారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి పరస్పర సామరస్యాన్ని కాపాడాలని, పోలీసుశాఖ జారీచేసే సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అలాగే అగ్నిగుండంలో పచ్చని చెట్లను నరికి వేయరాదని ఎండిన చెట్లను మాత్రమే వేయాలనికోరారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో మొహరం వేడుకలను విజయవంతంగా నిర్వహించి చిన్నంబావి మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని ఎస్ఐ రామన్ గౌడ్ కోరారు.

# ఆధార్ కేంద్రంలో ఆధార్ సేవలు మాత్రమే జరగాలి

- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నర్వ మండల కమిటీ



**నర్వ జూన్ 23 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ తాసిల్దార్ ఆఫీస్ ప్రాంగణంలో ఆధార్ కేంద్రం నిబంధనలకు విరుద్ధంగా మీసేవ మరియు భూ భారతిh సేవలు నిర్వహించడం, ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీలకు మించి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని ఆరోపిస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ నర్వ మండల కమిటీ తరపున తాసిల్దారు మల్లారెడ్డికి ఫిర్యాదు. చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్వ మండలం లోని MRO ఆఫీస్ బయట ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రానికి కేవలం ఆధార్ సేవలు మాత్రమే నిర్వహించడానికి అనుమతి ఇవ్వబడింది. అయితే ప్రస్తుతం ఆ కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు ఆపరేటర్లు ఆధార్ సేవలతో పాటు భూ భారతి స్లాట్ బుకింగ్స్ మరియు మీసేవ పనులు కూడా నిర్వహిస్తున్నారు. దీని వల్ల అక్కడ అధిక సంఖ్యలో ప్రజలు ఆధార్ సేవల కోసం గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుందని ఇంకా ముఖ్యంగా, ఆధార్ నమోదు మరియు అప్డేట్ సేవలు అత్యంత గోప్యమైన వ్యక్తిగత సమాచారంతో సంబంధం కలిగి ఉంటాయి. అదే ప్రదేశంలో ఇతర సేవలు నిర్వహించడం వలన ఆధార్ డేటా ప్రైవసీ మరియు భద్రతకు ప్రమాదం ఏర్పడుతోంది. "ఆధార్ సేవా కేంద్రంలో యుఐడిఎఐ రిజిస్టర్ చేసిన ఆధార్ కంప్యూటర్ తో పాటు తో పాటు, వేరే ప్రైవేట్ ల్యాప్టాప్ కంప్యూటర్ పెట్టుకుని భూభారతి స్లాట్ బుకింగ్, బర్త్ /డెత్ సర్టిఫికెట్లు వంటి అనధీకృత సేవలు చేస్తున్నారు. ఇది ఆధార్ యాక్టు సెక్షన్ 42 ఉల్లంఘనతో పాటు యుఐడిఏఐ రెగ్యులేషన్ 27 ఉల్లంఘన కూడా." అదనంగా, ఆ ఆధార్ కేంద్రం నిర్వహిస్తున్న వ్యక్తికి ఇప్పటికే బయట ప్రత్యేకంగా మీసేవ సెంటర్ ఉన్నప్పటికీ, ఆ సెంటర్‌ను మూసివేసి ప్రస్తుతం ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న ఆధార్ కేంద్రంలోనే అన్ని పనులు చేస్తున్నారు. ఇంకా, ప్రభుత్వము నిర్ణయించిన ఆధార్ సేవల ఛార్జీలకు విరుద్ధంగా ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నా రాణి ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు, తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుతీరిన పీర్ల దేవుళ్ళు

- -24 తారీకు రాత్రి చిన్న సర్కేస్, -25 పెద సర్కేస్, పానకాలు, -26న ఏటికి వెళ్లనున్న పీర్లు



**చిన్నంబావి, జూన్ 23 (ప్రజాజ్యోతి)** హిందూ ముస్లీంలు సమైఖ్యంగా జరుపుకునే మోహర్రం (పీర్ల పండుగ) వేడుకలు చిన్నంబావి మండలం పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. యుద్ధంలో మృతిచెందిన (షహీద్) అమరవీరులకు గుర్తుగా నిర్వహించే మోహర్రం పండుగ వేడుకల్లో భాగంగా బుధవారం కొలువుదీర్చారు. ఈనెల 24న బుధవారం చిన్న సర్కేస్ జరుగనుండగా 25న గురువారం తేదీన పెద సరిగెత్తు రోజు పీర్లచావిళ్లవద్ద అగ్నిగుండాలు ఏర్పాటు కానుండగా జన సందోహం కనిపించనుంది. అదేరోజు రాత్రి పీర్లను ఎత్తి ఊరేగింపులు నిర్వహించి 26వ తేదీన శుక్రవారం తెల్లవారుజామున పీర్ల చావిళ్ల ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం జరుగుతుంది. సాయంత్రం పీర్లన్నింటికి జలధి కార్యక్రమం నిర్వహించి పీర్లను శుభ్రంచేసి అల్బదాయ్ అనేపాట పాడుకుంటూ వస్త్రాలు, ఆభరణాలను పెట్టెలో భద్రపర్చనున్నారు. మరుసటిరోజు జియారత్ కార్యక్రమంతో మోహర్రం వేడుకలు ముగుస్తాయి.

# బాలికల భద్రతే సమాజ భవిష్యత్తుకు భరోసా

- - సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి
- - వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి
- - విద్యార్థినులకు డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ సూచన



**వనపర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** హిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్ అన్నారు. జిల్లా షీ టీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ), భరోసా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్, వేధింపులు, స్టాకింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి ఘటనలను సహించరాదని, అలాంటి సందర్భాల్లో వెంటనే షీటీమ్, మహిళా హెల్ప్ డెస్క్ లేదా అత్యవసర సేవలను సంప్రదించాలని సూచించారు. టీ–సేఫ్ (టీ–సేఫ్) యాప్, షీ టీమ్ సేవలు, మహిళా హెల్ప్ డెస్క్, ఈఆర్ఎస్ఎస్–112 సేవల వినియోగంపై వివరించారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బానిస కార్మికత్వం, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక దుష్పరిణామాలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. యువత, ముఖ్యంగా బాలికలు తమ హక్కులు, భద్రతా అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి వేధింపులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఎస్సై అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, కళాశాల అధ్యాపకులు, షీ టీమ్, ఏహెచ్‌టీయూ సిబ్బంది, భరోసా కేంద్రం ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజా సేవయే అతిపెద్ద వరం

- -రక్తదానం మరొకరికి ప్రాణదానం -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూన్ 23 (ప్రజా జ్యోతి)** ప్రజా సేవయే అతిపెద్ద వరమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు,పార్టీ శ్రేణులు అధికారులు,వర్తక, వ్యాపార సంఘాలు యుజన సంఘ నాయకులు, జర్నలిస్టులు,ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తనకు భగవంతుడు కల్పించిన అతి పెద్ద వరమని అన్నారు.

# సీఈఐఆర్ సాంకేతికతతో మూడు మొబైల్ ఫోన్లు రికవరీ

- బాధితులకు ఫోన్లు అప్పగించిన రాజోలి పోలీసులు



**రాజోలి జూన్ 23(ప్రజా జ్యోతి ):**రాజోలి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ సాంకేతికత సహాయంతో గుర్తించి రికవరీ చేసి,బాధితులకు పోలీసులు బుధవారం అప్పగించారు.గతంలో తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా రాజోలి పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను బ్లాక్ చేసి,ప్రత్యేక చర్యలతో వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు.రికవరీ చేసిన మూడు మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.45 వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజోలి ఎస్ఐ కె.గోకరి,ఏఎస్ఐ ప్రేమ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుళ్లు హుస్సేన్ మియా,నాగరాజు,ప్రహ్లాద్ రెడ్డి పాల్గొన్నారు.

# కోడుగల్ రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా సదస్సు

- రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



**జడ్చర్ల, జూన్ 23 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "విత్తన మేళా సదస్సు" కార్యక్రమం జడ్చర్ల మండలంలోని కోడుగల్ గ్రామ రైతు వేదికలో ఘనంగా జరిగింది. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన విత్తనాల వినియోగం, విత్తన శుద్ధి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు తమ గ్రామంలోనే నాణ్యమైన విత్తనాలు అందుబాటులో పొందే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, శాస్త్రీయ సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్ రైతులకు విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, పంటల నిర్వహణ, దిగుబడుల పెంపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోదల సాయి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రోత్సాహకంగా బోనస్ అందిస్తున్న వరి రకాల గురించి రైతులకు వివరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, విత్తన శుద్ధి అనంతరం విత్తుకోవాలని సూచించారు. ప్రభుత్వం అర్ ఎన్ ఆర్–15048 (తెలంగాణ సోనా ),కే ఎన్ ఎం –1638 వరి రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రకాల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు అర్ ఎన్ఆర్–15048 తెలంగాణ సోనా, కే ఎన్ఎం –1638 వరి విత్తనాలు, కంది విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను కొనుగోలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను ఆసక్తిగా వినిపించారు.